క్లుప్తంగా

క్షయ బాధితులు సకాలంలో చికిత్స తీసుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం: దగ్గు, జ్వరంతో వారాల తరబడి బాధపడుతుండటం, ఆకలి మందగించడం, రాత్రి పూట చెమటలు పట్టడం వంటివి క్షయ లక్షణాలని, ఇవి కనిపిస్తే వైద్యులను సంప్రదించి చికిత్సలు తీసుకోవాలని కుశాల్ క్లినిక్ కోఆర్డినేటర్ శిరీష అన్నారు. చౌళూరు గ్రామంలో ఉన్నత పాఠశాలలో వాసవ్య మహిళా మండలి, విప్రో కేర్ సహకారంతో కుశాల్ హెల్త్ కేర్ క్లినిక్, ప్రభుత్వ ఆర్ఎన్‌టీసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం క్షయపై అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించే డాట్ కోర్సుల గురించి వివరించారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పవిత్ర, చౌళూరు మెడికల్ డాక్టర్ చంద్రశేఖర్, సుభాషిణి, గౌస్, రాజేష్, శ్రీదేవి, తనుజ్, పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మడకశిర రూరల్: జీవీ పాళ్యం క్యాంపులో ప్రభుత్వ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు నిర్వహిస్తున్న శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి బాలికల సంరక్షణ, నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటుకోవాలన్నారు. ఉద్యాన పంటల సాగు చేసే రైతులకు సూచనలు, సలహాలు అందిస్తామన్నారు. అధ్యాపకురాలు మౌనిక, పీడీ రాజేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

కూలీలందరికీ ఉపాధి పనులు


మాట్లాడుతున్న ఎంపీడీఓ మునిస్వామి

అమరాపురం: వలసలు నివారించేందుకు మండలంలో కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ మునిస్వామి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన ఫీల్డ్ సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ పనులు లేవని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. స్థానికంగానే పనులు కల్పించాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క అధికారి ఎన్నికల నియామావళికి లోబడి ఉండాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు.

రోడ్లపైనే పంటనూర్పిడి పనులు


రహదారిపై పంట ఉత్పత్తులను ఆరబోసిన దృశ్యం

పెనుకొండ రూరల్: రోడ్లపై పంట నూర్పిడి పనులు ప్రమాదకరంగా మారాయి. మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో బ్రిడ్జిపై కొందరు పంట నూర్పిడి పనులు చేపట్టారు. వ్యవసాయ ఉత్పత్తులను రోడ్లపైనే ఆరబోశారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఎదురుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇవ్వడం సమస్యగా మారింది. ముఖ్యంగా వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని చోదకులు పేర్కొంటున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి రోడ్లపై కల్లాలు నిర్వహించకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

గోరంట్ల: సార్వత్రిక ఎన్నికల్లో అర్హులందరూ నిర్భయంగా ఓటు వేయాలని సీఐ సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పులేరు శెట్టిచిన్నంపల్లి, వెంకటరమణపల్లి, పెమాళ్లపల్లి, బూదిలి గ్రామాల్లో శుక్రవారం బీఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ప్రజల్లో భయాన్ని పోగొట్టి ధైర్యం నింపారు. సీఐ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. ప్రజలకు రక్షణగా ఉంటామని, ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎస్ఐ బాలాజీ, ఏఎస్ఐ ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికల వెల్లువ


పరిగి మండలం ఊటుకూరుకు చెందిన టీడీపీ నాయకులకు కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


హిందూపురంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులతో హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి టీఎన్.దీపిక

- పురంలో టీడీపీ నుంచి 70 మంది వైఎస్సార్‌సీలో చేరిక
- రొద్దం, పరిగి మండలాల నుంచి పలు కుటుంబాల చేరిక

హిందూపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై టీడీపీ, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు వస్తున్నారని హిందూపురం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి టీఎన్.దీపిక అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు షబ్బీర్, అబ్దుల్ సలాం, లతీఫ్ సెట్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని 23వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు ఇమ్రాన్ ఇర్షాద్, హిజర్, హుస్సేన్, జహీద్, హనీఫ్, జబీ, ఫ్రీద్, సమీర్, సిద్ధిక్, హల్తాఫ్, ఫరీద్ తదితర 70 మంది శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారందరికీ దీపిక కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారికి రాజకీయాల్లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్న జగనన్నను రెండో పర్యాయం ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పురంలో వైఎస్సార్‌సీపీ గెలుపుతో అభివృద్ధి మలుపు తిరుగుతుందన్నారు. నాయకులు దాదు, మన్సూర్, రామ్మూర్తి, చాంద్‌బాషా, మస్తాన్ పాల్గొన్నారు.

రొద్దం మండలంలో వైఎస్సార్‌సీపీలో చేరిక

రొద్దం: మండల పరిధిలోని నారనాగేపల్లి పంచాయతీ రాచూరు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. శుక్రవారం మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు హెచ్ నాగరాజు, ఈడిగ యల్లాద్రి, అంజినేయులు, ముత్యాలప్ప, కదిరప్ప, మారుతి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ చిలకల రవి, నాయకులు గొల్ల ధను, మాజీ డీలర్ లక్ష్మినారాయణ, నగరూరు ధనుంజయ రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

పరిగి: మండలంలోని ఊటుకూరుకు చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పెనుకొండలోని మంత్రి ఉషశ్రీచరణ్ కార్యాలయంలో టీడీపీకి చెందిన 15 కుటుంబాలు


వైఎస్సార్‌సీపీలోకి చేరిన రొద్దం మండలం నారనాగేపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు, నాయకులతో మంత్రి ఉషశ్రీచరణ్

వైఎస్సార్‌సీపీలో చేరాయి. మంత్రి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారు మాట్లాడుతూ టీడీపీలో ఏళ్ల తరబడి పనిచేసినా ఫలితం లేదన్నారు. సీఎం జగనన్న చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు.

మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌తో ఈరలక్కప్ప భేటీ


వెంకటలక్ష్మమ్మతో ఈరలక్కప్ప తదితరులు

మడకశిర: మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మతో శుక్రవారం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప సమావేశమయ్యారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని, ఇందు కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ కష్టపడి పని చేసి వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. గుడిబండ జెడ్పీటీసీ భూతరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ తనయుడు జయరాజ్, సచివాలయం కన్వీనర్ అంజలి పాల్గొన్నారు.

కేఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు గాయాలు

పావగడ: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కణివేనహళ్లి గేటు వద్ద శుక్రవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో కేఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్ నరేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. మధుగిరి తాలూకా ఐడీహళ్లికి చెందిన ఈయన విధులకు హాజరయ్యేందుకు బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. దీంతో నరేంద్ర కాలికి బలమైన గాయాలు అయ్యాయి. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అల్లా దీవెనలు అందరిపై ఉండాలి

హిందూపురం: పట్టణంలోని రహమత్‌పురంలో కౌన్సిలర్ షాజియా, 16వ వార్డు ఇన్‌చార్జ్ ఫరూఖ్ శుక్రవారం రాత్రి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. హిందూపురం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి టీఎన్.దీపిక, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆటోనగర్‌లో మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులోనూ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.


ఇఫ్తార్ విందులో పాల్గొన్న హిందూపురం అసెంబ్లీ, పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు టీఎన్ దీపిక, బోయ శాంత తదితరులు

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

- ఎన్నికల నియమావళిని పాటించాలి
- సభలు, ర్యాలీలు, ప్రచార వాహనాలకు అనుమతి తీసుకోవాలి
- మడకశిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌరీశంకర్‌రావు



మడకశిర: సార్వత్రిక ఎన్నికలను నియోజకవర్గంలో ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మడకశిర రిటర్నింగ్ అధికారి గౌరీశంకర్‌రావు కోరారు. ఆయన శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మే 13న అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 237 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు సభలు, ర్యాలీలో నిర్వహించుకోవాలంటే ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. ప్రచార వాహనాలకు కూడా ముందుగానే అనుమతి పొందాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రైవేట్ భవనాలపై పార్టీ జెండాలు కట్టాలన్నా యజమానులు, రిటర్నింగ్ అధికారి అనుమతి తప్పనిసరి అన్నారు. ఎన్నికల కోడ్‌ను పగడ్బందీగా అమలు చేయడానికి వీలుగా ఆయా మండలాల్లో ఎంపీడీఓలు కూడా పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఏఆర్ఓ వెంకటేశ్, ఎన్నికల విభాగం డీటీ మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

71 మంది గైర్హాజరు

గోరంట్ల: మండలంలో శుక్రవారం టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. గణితం పరీక్షకు మొత్తం 1304 మంది హాజరుకావాల్సి ఉండగా 1233 హాజరయ్యారు. 71 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

చిలమత్తూరులో 22 మంది గైర్హాజరు

చిలమత్తూరు: మండలంలో 515 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 493 మంది హాజరయ్యారు. 22 మంది గైర్హాజరైనట్లు బి కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీ చేసింది.

రొళ్ల: మండలంలో 27 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. రొళ్ల జెడ్పీహెచ్ఎస్ సెంటర్–1లో 12 మంది. ఆవినకుంట కేజీబీవీ సెంటర్–2లో 15 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

పరిగి: మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 763 మంది విద్యార్థులకు గానూ 727 మంది హాజరు కాగా 36 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ–2 శేషాచలం తెలిపారు.

సాంకేతిక పద్ధతులపై శిక్షణ

కదిరి అర్బన్: స్థానిక ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ పరిశోధనా స్థానంలో వేరుశనగలో అధిక దిగుబడులు– సాంకేతిక పద్ధతులపై పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ శుక్రవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్‌లో వేరుశనగ అధిక దిగుబడులు సాధించేందుకు వినియోగించాల్సిన సాంకేతిక పద్ధతులను తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని 10 మండలాల ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల విక్రయంపై శుక్రవారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 170 కేజీల ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేసి రూ.26 వేలు జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యాంసన్, కేశవ, శానిటరీ కార్యదర్శులు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పావగడ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీడీపీఓ సునీత పిలుపునిచ్చారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె మాట్లాడుతూ పరిశ్రమలు, సంస్థలలో అణచి వేతకు గురైన మహిళా ఉద్యోగుల పోరాటాల నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పుట్టుకొచ్చిందన్నారు. మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ చూపిన మహిళలను ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సుశీలమ్మ, రోటరి క్లబ్ అధ్యక్షుడు సత్య లోకేశ్, ప్రభాకర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

గ్రాసం కేంద్రాలు ఏర్పాటు చేయాలి

పావగడ: గ్రాసం కొరతతో ఆకలితో అలమటిస్తున్న మూగజీవాల కడుపు నింపడానికి తాలూకా వ్యాప్తంగా గడ్డి కేంద్రాలు, గోశాలలు, నీటి తొట్టిలు ఏర్పాటు చేయాలని తాలూకా రైతు సంఘం అధ్యక్షుడు జి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు తాలూకా కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే లోక్‌సభ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే నాగలమడక, వైఎన్ హొసకోట ప్రాంతాలలో గడ్డి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, గ్రాసం కొనుగోలుకు టెండర్ పిలిచామన్నారు. దీంతో రైతులు శాంతించారు.


ఆందోళన నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలు

- జగనన్న చేసిన మేలును ప్రజలకు వివరించండి
- భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీని గెలిపించాలి
- మడకశిర వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప


మడకశిరలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర: సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలని మడకశిర వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప అధ్యక్షతన శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈరలక్కప్ప పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఎన్నికలకు 50 రోజుల సమయం మాత్రమే ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ విజయానికి బాటలు వేయాలన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల సమయంలో, పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల విశ్వాసాన్ని పొందారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చేసిన ఘనత కూడా వైఎస్ జగన్‌దేనని తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో 98 శాతం ప్రజలు బీసీలు ఉన్నారని, బీసీలకు జగనన్న చేసిన మేలును ఆ వర్గ ప్రజలకు వివరించి రాష్ట్రానికి వైఎస్ జగన్ మరోసారి సీఎం కావాల్సిన ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కోరారు. పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని ఎలా నిర్వహించాలో కార్యకర్తలకు వివరించారు. సమావేశంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎన్ రవిశేఖర్‌రెడ్డి, బోయ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, గుడిబండ జెడ్పీటీసీ భూతరాజు, కౌన్సిలర్లు నాగేంద్ర, మేఘన రమేష్, సిద్దప్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తనయుడు జయరాజ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమష్టిగా పనిచేయండి

మడకశిరరూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప కోరారు. ఆర్.అనంతపురం పంచాయతీలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆర్ అనంతపురం సర్పంచ్ అంజినమ్మ, శివగంగప్ప, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, వెంకటేష్, రవి, హనుమంతుతో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. మండల, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు హెచ్‌ఆర్ పాళ్యం సత్యనారాయణరెడ్డి, సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: కల్లుమర్రి, మణూరు పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప శుక్రవారం రాత్రి నాయకులతో కలసి పర్యటించారు. సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులను కలసి మద్దతు కోరారు. వైఎస్సార్‌సీపీ విజయానికి శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ రామలింగమ్మ, ఎంపీపీ కవిత, బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, వివిధ కమిటీ సభ్యులు తిమ్మారెడ్డి, రామంజనేయులు పాల్గొన్నారు.


నేటి నుంచి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు


లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్

రొళ్ల: పట్టణంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఏటా మాఘ మాసం అనంతరం పాల్గుణ శుద్ధ త్రయోదశి రోజు నుంచి రొళ్ల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తొలిరోజు శనివారం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఉత్సవాల్లో కీలక ఘట్టమైన భూతప్ప సేవలు 30వ తేదీన నిర్వహించనున్నారు. భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడుపుతోంది.

ఘనంగా కంబద రంగనాథస్వామి ఉత్సవం

రొళ్ల: మండల పరిధిలోని హులికుంట గ్రామంలో వెలసిన కంబద రంగనాథస్వామి ఉత్సవాన్ని శుక్రవారం అంగర గ వైభవంగా నిర్వహించారు. స్వామివారిని వెండి, బంగారు నగలు, పూలతో అలంకరణ చేసి మహామంగళారతి చేశారు. తర్వాత మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానికులతోపాటు పలు గ్రామాలనుంచి భక్తులు వచ్చి స్వామివారికి వడి బియ్యం, పండ్లు, పూలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.


రంగనాథస్వామి ఉత్సవమూర్తిని ఊరేగిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

హిందూపురం అర్బన్: చిలమత్తూరు మండలం 44వ జాతీయ రహదారి కర్ణాటక సరిహద్దు అంజీ తండా వద్ద శుక్రవారం రాత్రి కారు ప్రమాదానికి గురైంది. పెళ్లికి హాజరయ్యేందుకు ముగ్గురు యువకులు బెంగళూరు వైపు నుంచి కారులో వస్తుండగా ఈ ఘటన జరిగింది. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు

సోమందేపల్లి: బాల్య వివాహాలను అడ్డుకట్ట వేసేందుకు ఈదుళబలాపురం గ్రామంలో టింబక్టు సంస్థ ప్రతినిధులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండకుండానే యువతులకు వివాహం చేస్తే జరిగే అనర్థాలు, చుట్టుముట్టే ఆరోగ్య సమస్యలను వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కటకటాల పాలవుతారని దుర్గా శక్తి సొసైటీ అధ్యక్షురాలు తెలియజేశారు. గృహహింస, వేధింపులకు గురైతే చట్టాలను సద్వినియోగం చేసుకుని న్యాయం పొందాలని సూచించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT SIRA

O.S. No. 165/2014

Plaintiff : Seebanna
V/s
Defendants : Puttasiddamma and others
D26 (a) : Smt. Jayamma W/o. Rangadasappa, D/o. Late Siddamma. a/a 53 years, R/at Narasambhoodi, Agali Mandal, Madakasira Taluk, Sathya Sai Dist. A.P.

Notice (Court Summons)

The above plaintiff has filed this seeking relief of partition and separate possession in O.S. No. 165/2014 on the file of the senior Civil Judge and JMFC at Sira, you being the legal heir of the deceased Puttasiddamma the defendant number 26 in this suit, as such take this NOTICE on 25-04-2024 and you may appear in person/s or through your advocate before this Hon'ble Court at 11:00 'O' clock on the said date and time failing which you may be placed as an Ex-parte.

Given under my hand and seal of this Court of 22-03-2024.

(By Order of the Court)

Rajakumar .R, M.A., LL.B. Advocate for Plaintiff, Sira Date : 22-03-2024	Chief Administrative Officer Senior Civil Judge, Sira

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

ఓడీచెరువు: సున్నంపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. అనంతరం సీతారాముల కల్యాణం జరిపించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి స్వాములను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన రెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, పురుషోత్తమరెడ్డి, కుర్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు


తూంచర్లలో పోలీసుల కవాతు

కనగానపల్లి: సార్వత్రిక ఎన్నికల సందర్భంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్గించేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రైనీ డీఎస్పీ పృథ్వీ, రామగిరి సీఐ శివాంజనేయులు హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం తూంచర్ల, తగరకుంట గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు.